# లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం.

**ఆపదలో ఆపన్న హస్తం అందించే వాడే నిజమైన నేస్తం డాక్టర్ రవి కృష్ణ.**

**డాక్టర్ రవి కృష్ణకు స్నేహితుల దినోత్సవ సత్కారం చేసిన లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన.**



నంద్యాల లయన్స్ క్లబ్ లో ప్రపంచ స్నేహితుల దినోత్సవ ఫ్రెండ్షిప్ మణికట్టు బ్యాండ్ లు కట్టుకుని స్నేహ సంఘీ భావం ప్రకటిస్తున్న సభ్యులు.



నంద్యాల లయన్స్ క్లబ్ ప్రపంచ స్నేహితుల దినోత్సవంలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 03:**

ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన లయన్స్ క్లబ్ లో, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య అధ్యక్షతన దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన ఈ ఉత్సవాలలో సభ్యులు పరస్పరం ఫ్రెండ్షిప్ డే రిస్ట్ బ్యాండ్ ( స్నేహితుల దినోత్సవ మణికట్టు బ్యాండ్) కట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కు, దివ్యాంగుల సంక్షేమ సంఘానికి విశేష సేవలందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ ను గజమాల, శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఆపన్న హస్తం అందించే వారే నిజమైన స్నేహితులని అన్నారు. కుల మత వర్గాలకు అతీతంగా, ధనిక, పేద తేడాలు లేకుండా ఉండే స్వచ్ఛమైన స్నేహం జీవితాంతం నిలుస్తుందన్నారు. గొప్ప స్నేహ బంధానికి శ్రీకృష్ణుడు, కుచేలుడు గొప్ప తార్కాణం గా నిలుస్తారని అన్నారు. లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ



డాక్టర్ రవి కృష్ణ కు ప్రపంచ స్నేహితుల దినోత్సవ సత్కారం చేస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ నాయకులు.

సంఘం, కళారాధన, క్రీడా సంఘాలు, ఐఎంఏ తరపున సేవా కార్యక్రమాలు ఈ సంస్థల సభ్యుల స్నేహ సహకారంతో నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి ,జోన్ చైర్మన్ నిజాముద్దీన్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామలింగం, లయన్స్ క్లబ్ సభ్యులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



డాక్టర్ రవి కృష్ణ ను ప్రపంచ స్నేహితుల దినోత్సవ సందర్భంగా సత్కరిస్తున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన సభ్యులు.



దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవం లో పాల్గొన్న దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన సభ్యులు